01ATP13F_01ATP13F.qxd 13-12-2023 PM 11:03 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 14 డిసెంబర్ 2023 పేజీలు : 04

# ఫిర్యాదుల విచారణ పారదర్శకంగా చేపడుతున్నాం

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి


కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా ఫిర్యాదుల విచారణ పారదర్శకంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనలు పాటించి నిబంధనల మేరకు క్లైయిమ్స్ పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫామ్-6కు సంబంధించి మొత్తం 1,33,696 దరఖాస్తులు రాగా, 92,788 క్లైయిమ్స్ ఆమోదించగా, 11,512 క్లైయిమ్స్ రిజెక్ట్ చేయడం జరిగిందని, 29,396 క్లైయిమ్స్ పెండింగ్ వున్నాయని, ఫిర్యాదులను విచారణ చేయడం జరుగుతుందని, వాటిని పరిశీలనచేసి త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఫామ్-7కు సంబంధించి 1,16,004 క్లైయిమ్స్ రాగా 64,393 క్లైయిమ్స్ ఆమోదించగా, 17,189 క్లైయిమ్స్ తిరస్కరించడం జరిగిందని, పెండింగ్ వున్న 34,422 క్లైయిమ్స్ ఆమోదించగా 17,189 క్లైయిమ్స్ తిరస్కరించడం జరిగిందని, పెండింగ్ వున్న 34,422 క్లైయిమ్స్‌ను పరిశీలన చేయండం జరుగుతుందన్నారు. ఈ నెల 26వ తేదీలోపు క్లైయిమ్స్‌ను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఫామ్-7కు సంబంధించి 1,27,798 క్లైయిమ్స్ రాగా 1,07,570 క్లైయిమ్స్ ఆమోదించగా, 5,264 క్లైయిమ్స్ తిరస్కరించడం జరిగిందని పెండింగ్ వున్న 14,964 క్లైయిమ్స్‌ను పరిశీలన చేయడం జరుగుతోందన్నారు. డిసెంబర్ 9వతేదీనవు వచ్చిన క్లైయిమ్స్ అభ్యంతరాలు ఫిర్యాదులను 26వతేదీలోపు విచారణ చేసి పరిష్కరించి జనవరి 5వతేదీ తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలు అనుసరించి ఫిర్యాదులు విచారణ చేసి పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన ఓటరును తొలగించకుండా చూస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లైయిమ్స్ అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 18, 19 ఏళ్ల వయసు వున్న ఓటర్లకు సంబంధించి 71 వేల వరకు దరఖాస్తులు చేసుకోగా 38 వేల వరకు దరఖాస్తులను పరిశీలన చేయడం జరిగిందని మిగిలిన వాటిని వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు. జనవరి 2024 నాటికి 18 ఏళ్ల నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఈ విషయమై రాజకీయ పార్టీల నాయకులు కూడా యువకులకు తెలియచేయాలన్నారు. ఈవిఎంలు ఏ విధంగా ఉపయోగించాలి, ఓటింగ్ విధానంపై అవగాహన చేపడుతున్నామన్నారు. జిల్లాలో సంచార ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాలు 9 చోట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అనంతపురం కలెక్టరేట్ కార్యాలయంలో, 3 రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, 5 నియోజకవర్గ కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల్లో అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విషయం అందరికి తెలియచేయాలన్నారు. ఈఆర్ఓలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించాలని తెలియచేశామన్నారు. ఫిర్యాదులు పరిష్కారం పారదర్శకంగా జరుగుతోందని తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సహకారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గాయత్రీదేవి, వైసిపి ప్రతినిధి కెవి రమణ, టిడిపి ప్రతినిధులు చెరుకుతోట పవన్‌కుమార్, గోపాల్‌గౌడ్, కాంగ్రెస్ ప్రతినిధులు ఎంఎండి ఇమామ్, సర్మాస్‌వలి, బిజెపి ప్రతినిధి శ్యాంసుందర్, సిపిఐ ప్రతినిధి రాధాకృష్ణ, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యేలలో వణుకు



- ◆ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల మార్పుకు సన్నాహాలు
- ◆ వైఎస్ జగన్ మార్కు రాజకీయంతో టెన్షన్..టెన్షన్..!
- ◆ రాయలసీమలో 15 నుంచి 20 స్థానాల్లో మార్పులు..

**అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను వైసీపీ తరుపున మార్పులకు ఆ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేగంగా పావులు కదుపుతున్నారు. తాజాగా 11 శాసనసభ స్థానాల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చి బెంబేలు పెట్టించారు. ఆ 11 స్థానాలకు రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరుపున బరిలో దిగేందుకు దాదాపు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే. ఇదే సమయంలో రాష్ట్రంలో మరికొన్ని నియోజకవర్గల్లో కూడా వివిధ కారణాల వల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చేందుకు, రాబోయేఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉండటం, కొన్ని నియోజకవర్గాల్లో సామాజిక సాధికారత బస్సు యాత్రలో వచ్చిన నివేదికల ఆ ధారంగా ఇతర సామాజిక వర్గాలకు అవకాశం ఇవ్వాలన్న ఆలోచన రావడం తదతర కారణాల వల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మారుస్తున్నట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయంతో వైసీపీ ఎమ్మెల్యేలు షాక్‌కు గురవుతున్నారు. తమతో సన్నిహితంగా ఉన్నవారిని కూడా రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కొన్ని నియోజకవర్గాల్లో మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చే ముందు ఆయా వైసీపీ ఎమ్మెల్యేలతో చర్చలు కూడా జరుపుతున్నట్లు సీఎంఓ కార్యాలయంకు పిలిపించి సూచన ప్రాయంగా సర్దిచెబుతున్నట్లు సమాచారం. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వలేను, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ తదితర పదవులను ఇస్తామని చెబుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా రాయలసీమ జిల్లాల్లో 15 నుంచి 20 శాసనసభ స్థానాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చి కొత్త అభ్యర్థులను బరిలో దింపాలని యోచిస్తున్నట్లు తెలియవచ్చింది.

ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో ఇప్పటికే హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని మార్చి వేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ, కదిరి, మడకశిర, రాయదుర్గం నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌చార్జ్‌లను ఎంపిక చేసే విషయాన్ని వైసీపీ అధిష్టాన వర్గం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆధోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, నందికొట్కూరు, కర్నూలు శాసనసభ స్థానాలకు కొత్త నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను నియమించే విషయంలో వైసీపీ అధిష్టాన వర్గం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఉమ్మడి కడప జిల్లాలో కమలాపురం, రాజంపేట, జమ్మలమడుగు నియోజకవర్గాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తంబల్లపల్లి, పూతలపట్టు, మదనపల్లి, గంగాధర నెల్లూరు శాసనసభ స్థానాలకు కొత్తగా వైసీపీ తరపున నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను బరిలో దింపే విషయాన్ని వైసీపీ అధిష్టాన వర్గం పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులతో సమాలోచనలు చేస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను కొత్తవారిని పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, రాయలసీమ రీజనల్ ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ తదితర ముఖ్యులతో సమాలోచనలు నిర్వహిస్తూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గెలుపే ధ్యేయంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల ఎంపికపై కసరత్తు తీవ్రంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొందరు వైసీపీ నాయకులు విజయవాడకు చేరుకుని తమకు అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు తమ పదవి పోకుండా కాపాడుకునేందుకు ఎత్తులు, పై ఎత్తులు వేస్తున్నట్లు సమాచారం.

# మరో నెలరోజుల్లో అందుబాటులోకి రైల్వే అండర్ క్రాస్

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి

**అనంతపురం సిటీ, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)**

నగర ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన రైల్వే అండర్ క్రాస్ మరో నెల రోజుల్లోపు నగర ప్రజలకు అందుబాటులోకి రానుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని టవర్‌క్లాక్ వద్ద నూతనంగా నిర్మించిన ఓవర్ బ్రిడ్జి కింద ఏర్పాటు చేస్తున్న వెహికల్ అండర్ క్రాస్ పనులను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకుని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నగర ప్రజల సైకర్యం కోసం భవిష్యత్తు తరాల అవసరాల కోసం నగరంలో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నిర్థిష్ట గడువులోపే పనులు పూర్తి అయి ఇప్పటికే ఫ్లైఓవర్ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అండర్ క్రాస్ పనులు కూడా శర వేగంగా జరుగుతున్నాయని, సంక్రాంతి పండుగలోపు అండర్‌క్రాస్ అందుబాటులోకి రానుందన్నారు. అండర్ క్రాస్ వల్ల నగరంలోని కొన్ని ప్రాంతాలకు ప్రయాణం సౌకర్య వతంగా ఉంటుందన్నారు. అదే విధంగా రోడ్డు విస్తరణలో కోల్పోతున్న ప్రైవేట్ స్థలాలకు సంబంధించి నష్ట పరిహారం నిధులు విడుదల అయ్యాయని, త్వరలోనే వారి అకౌంట్లలో నగదును జమా చేసి పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఓబి పనులపై ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, రైల్వే సిబ్బందితో పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ వసీం,నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, జిల్లా కార్యదర్శి రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


రైల్వే అండర్ క్రాస్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత

# అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి -మాజీమంత్రి పల్లె

**పుట్టపర్తి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)**

అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిడిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పుట్టపర్తిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణంలో అంగన్‌వాడీ వర్కర్లు రెండు రోజులుగా చేస్తున్న సమ్మెకు పూర్తీ మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలసరి వేతనం రూ.26,000 తక్షణం మంజూరు చేయాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ కంటే అదనంగా నెలసరి వేతనం మంజూరుచేస్తామని హామీ ఇచ్చి తుంగలోకి తొక్కారన్నారు. అర్హత ఉన్నవారికి రాజకీయ జోక్యం లేకుండా పదోన్నతులు కల్పించాలని, పదవీవి రమన సమయంలో కార్యకర్తలకు రావాల్సిన బెన్ఫిట్స్‌తో పాటు అదనంగా రూ.5 లక్షలు ప్రభుత్వ చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనంతో పని చేస్తున్న అంగన్‌వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, విది నిర్వహణలో అంగన్‌వాడీ కార్యకర్తలు మృతి చెందితే వారి కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. అంగన్‌వాడీ కార్యకర్త ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు, సిఐటియు జిఅల్ల ప్రధనా కార్యదర్శి నాయకులు, వెంకటేస్ అంగన్‌వాడీ కార్యదర్శి నాగమణి, సుజాత, మంజుల పాల్గొన్నారు.


అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# ఎన్నికల్లో మహిళా పోలీసుల పాత్ర కీలకం

- ♦ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలి
- ♦ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తీ చేయండి
- ♦ ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి


మహిళా పోలీసులకు సూచనలు ఇస్తున్నజిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాలో మహిళా పోలీసులు కీలకంగా ఉండాలని, ఎప్పటికప్పుడు గ్రామంలోని సమస్యలను, సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బుక్కపట ఎన పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బందిపనితీరు, కేసుల పురోగతిపై ఎస్పిసంతృప్తి వ్యక్తంచేశారు.సిఐరాగిరి రామయ్య, ఎస్ఐ నరసింహులు, పోలీస్ సిబ్బంది పనితీరు కేసుల పురోగతిపై అభినందించారు. స్టేషన్ ఆవరణం, లాకప్, కంప్యూటర్ గది, రైటర్‌గదులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణంలో పచ్చదనాన్ని పెంపొందించాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలాచర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ, ఎంత మంది నిందితులకు శిక్షలు పడ్డాయి? ఎక్కువగా ఎలాంటి నేరాలు చోటు చేసుకున్నాయి. ఏఏ ప్రాంతాలలో జరుగుతన్నాయి, రోడ్డు ప్రమాదాలు, తదితర విషయాలను ఎస్‌పికి అధికారులు వివరించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి పనితీరు, వారికేమైన సమస్యలు ఉన్నాయా? స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహిరంచాలన్నారు. మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా గ్రామాలలో సమాచారం అందించడంలో కీలకంగా ఉండాలని, మహిళలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవాలని, సైబర్ నేరాలు, దిశాయాప్, తదితర వాటిపై అవగతాహన కల్పించాలన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు, పనితీరును మెరుగుపరుచుకోవాలని ఎస్పి ఆదేశించారు. ఎస్పితో పాటు డిఎస్పి వాసుదేవ్, సిఐలు రాగిరి రామయ్య, రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ నరసింహులు, ఎఎస్ఐ రమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపిలోనే పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## - గడపగడపలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి


సంక్షేమ కరదీపికను అందిస్తున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :**

అర్హతే ప్రామాణికంగా కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు జగనన్న సారథ్యంలోని వైఎస్సార్సీలోనే అమలు అవుతున్నాయని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. బుధవారం మిట్టపల్లి పంచాయితీ పరిధిలోని మిట్టపల్లి, వణుకువారిపల్లి, మల్లాపల్లిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్‌షేక్ షాజియా ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి పూలమాలలు వేసి డప్పు వాయిద్యాలు చేస్తూ, పూల వర్షం కురిపిస్తూ, మహిళల మంగళహారతులతో అపూర్వ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటిని సందర్శించి జగనన్న పాలనలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధిపథకాల తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందచేసిన సంక్షేమం ఫలాల కరదీపినకు అందచేశారు. ప్రజల నుండివచ్చిన సమస్యలను అధికారులకు తెలియచేసిపరిష్కారానికి చర్యలుతీసుకున్నారు. హౌసింగ్ నిర్మాణాలపై ప్రజలు అత్యధికంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమెల్యే మాట్లాడుతూ....గత ప్రభుత్వంలో ఫించన్, ఇళ్లు, ఇతర ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీ సిఫారసు మేరకే ప్రజలకు సంక్షేమపథకాలు అందేవన్నారు. జగనన్నపాలనలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమఫలాలు అందించారన్నారు. ఏ ఇంటిలో చూసినా జగనన్న సంక్షేమ పథకాలతో ఆ ఇల్లు విరాజిల్లుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు ఎలా ఉందో గత ప్రభుత్వానికి, వైఎస్సాసీపి ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి, యువతకు ఉపాధి, మహిళలకు డ్వాక్రా రుణమాఫీ, వైఎస్సార్ ఆసరా,రైతు భరోసా, జగనన్న అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన తదితర పథకాలు నిరాటంకంగా కొనసాగలంటే 2024లో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, తహశీల్దార్ రామనాథరెడ్డి, ఈఓఆర్డీ రాజశేఖర్, ఆర్ఐ నాగేంద్ర, మండల పరిశీలకు భాస్కర్‌రెడ్డి, వైకాపా నాయకులు తుమ్మల షామీర్‌బాష, లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు జౌళి బాబా, ఎంపిటిసిలు వెంకటరమణ, గంగులప్ప, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మలక ఆశ్వర్థరెడ్డి, డీలర్లు శ్రీనివాసులు, నాగు, నాయకులు మజీద్, మల్లూరి క్రిష్టారెడ్డి, వీరాంజినేయులు, ఆదినారాయణతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# చావుకూ ఏడవాల్సిందే..పూడ్చుకూ ఏడవాల్సిందే..!

- ● సాఫీగాసాగని చివరి మజిలీ..!
- ● లక్షుంపల్లిలో తీరని దళితుల వెతలు


సమాధులను తొలగించి సాగుచేసిన దృశ్యం

**తాడిపత్రి,డిసెంబరు13,ప్రభాతవార్త:**

యాడికి మండలం లక్షుంపల్లి గ్రామంలో సాఫీగా సాగని చివరి మజిలీతో దళితులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.అంత్యక్రియల సమయంలో చివరి మజిలీని పూర్తి చేయడానికి వారు ఆపసోపాలు పడాల్సి వస్తోంది. శ్మశానవాటికతో పాటు అక్కడికి వెళ్లే దారి కూడా ఆక్రమణలకు గురవడంతో స్థానిక దళితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామస్థాయి అధికారుల నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు తమ వేదనను విన్నవించినా పరిష్కారంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. గతంలో తమ భవిష్యత్తు అవసరాలకు సర్వే నం.127లో ఒక ఎకరా స్థలాన్నికేటాయించగా అందులో 0.20 ఎకరాలు శ్మశానవాటికకు అధికారులు కేటాయించారని, ఈ విషయాన్ని రెవెన్యూ రికార్డుల్లో కూడా నమోదు చేశారని బాధితులు పేర్కొంటున్నారు. తమ ఎస్సీ కాలనీ నుంచి ఈ శ్మశాన వాటికకు వెళ్లేందుకు 4 అడుగుల వెడల్పుతో సర్వే 139లో రస్తాను కూడా రెవెన్యూ అధికారులు కేటాయిస్తూ ఆదేశాలిచ్చిన అవి చెల్లుబాటు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీలో ఎవరైనా చనిపోతే ఆ బాధకంటే అంత్యక్రియల ప్రక్రియ తమను మరింత వేదనకు గురిచేస్తోందని వారు వాపోతున్నారు. మృతదేహాన్ని ముంగిట పెట్టుకొని రెవెన్యూ, పోలీసు అధికారులను సంప్రదిస్తే గాని అంత్యక్రియలు పూర్తి కావడం లేదని, ఇలాంటి దుస్థితి ఎక్కడా చూడలేదని ఎస్సీ కాలనీవాసులు కన్నీటి పర్యంతమవుతున్నారు. రెవెన్యూ అధికారులు తమకు అధికారికంగా ఇచ్చిన ఆదేశాలను పోలీసులకు చూపిస్తున్నా అధికారిక బలానికి, అగ్రకులాల బలగానికి భయపడి ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని లక్షుంపల్లి ఎస్సీ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. చివరికి తాము ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కలసి తమ ఆవేదనను వినిపించగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన రెవెన్యూ అధికారులకు సూచించినా ప్రయోజనం లేకుండా పోయిందని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లుగా ఈ శ్మశానవాటిక సమస్య, దారి సమస్య తమను వేదిస్తున్నాయని, జిల్లా ఉన్నతాధికారులైనా దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. తమ కాలనీకి సంబంధించి అంత్యక్రియల సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే ఇక నుంచి చావులు సంభవిస్తే మృతదేహాలను తహాసీల్దార్ కార్యాలయం వద్దకు తరలించాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు.


సర్వే నెం : 127 పూర్తి విస్తీర్ణం : 11.41
సాగుకు పనికి రాని విస్తీర్ణం : 11.41
సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం : 0.0
భూమి స్వభావం : గ్రామకంఠం
శిస్తు (రూ.) : 0.0 భూమి వివరణ : మెట్ట
జల ధారము : వర్షం ఆయకట్టు విస్తీర్ణం : 0.0
ఖాతా నెంబరు : 20000701
అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) : 0.2
పట్టాదారు పేరు శ్మశానం
(తండ్రి/భర్త పేరు) : (శ్మశానం)
అనుభవదారుని పేరు శ్మశానం
(తండ్రి/భర్త పేరు) : (శ్మశానం)
అనుభవ స్వభావం : ---
రిమార్కులు :

సర్వే నం.127లో శ్మశానవాటికకు కేటాయించినట్లున్న రెవెన్యూ రికార్డు


సర్వే నం.139లో 4 అడుగుల రస్తా కేటాయించినట్లు 2019లో జారీ చేసిన రెవెన్యూ అధికారుల ఆదేశాలు

## అంగన్‌వాడీలపై కక్షగట్టిన జగన్‌రెడ్డి

**- మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి**

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది

పట్టణ కేంద్రంలోని తాలూకా కార్యాలయం ఆవరణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో భాగంగా నిరసన శిభిరాన్ని టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు మారుతి చౌదరి టిడిపి నాయకులు సందర్శించి వారి నిరసన కార్యక్రమానికి మద్దతు తెలియజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్.జి.శివశంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు గోవిందరెడి ,డ మల్లిపల్లి నారాయణ, పాపంపల్లి గడ్డం రామాంజినేయులు, పాలబండ్ల రామన్న, వెంకటేషులు, తిమ్మిరాయుడు, వీరేశప్ప, రమేష్, మాగం ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి ప్రవేశించిన గుర్తు తెలియని దుండగులు .. కుక్కల భయంతో పరుగులు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పట్టణంలోని వాల్మీకి సామాజిక వర్గంకు చెందిన డిఎన్.మూర్తి ఇంట్లోకి అర్ధరాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడటానికి ప్రయత్నించడంతో దుండగులను ఇంట్లోని కుక్కలు తరిమి కొట్టాయి. వెంటనే డయల్ 100కు ఫోన్ రచేయగా హుటాహుటిన స్పందించిన కళ్యాణదుర్గం పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

## అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం

కుందుర్పి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో కొలువైఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ మందిరంలో చన్నీటి స్నానం ఆచరించి భక్తి శ్రద్దలతో స్వామిని సేవించే స్వాములకు నాగలక్ష్మి వైఫ్ ఆఫ్ రవికుమార్ జన్మదిన సందర్భంగా స్వాములకు దేవాలయంలో అన్నదానం చేయబడింది. ఈ కార్యక్రమంలో మాల ధారణ చేసిన అయ్యప్పస్వాములు వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్య అష్టశ్వర్యాలతో చల్లగాఉండాలని దీవించారు. అన్న దాన కార్యక్రమంలో నాగలక్ష్మి దంపతులు, వారి కుమారులు మోక్షజ్ఞ దేవికి నందన్‌వారి కుటుంబ సభ్యులు అన్నదాన సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి యువనాయకుడు తెనగల్లు లోకేష్‌కు కన్నీటి వీడ్కోలు

**- తెనగల్లు గ్రామంలో సంతాపం తెలియజేసిన టిడిపి కార్యకర్తలు**

కుందుర్పి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మ ండలంలోని తెనగల్లు గ్రామంలో అనారోగ్య కారణాల వల్ల ఆర్.లోకేష్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం, టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు విచారం వ్యక్తం చేస్తూ చంద్రన్న స్పూర్తితో.. ఉమన్న సహాయం కింద ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు బుధవారం స్థానిక టీడీపీనాయకులులోకేష్ ఇంటి వద్దకు చేరుకుని, పార్టీ లాంఛనాల ప్రకారం ఆయన భౌతికకాయంపై టిడిపి జెండా సమర్పించి, పూలమా లలు వేసి, సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. లోకేష్ టిడిపికి అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. అదే విధంగా, ఉమన్న అందించిన ఐదు వేల రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి, మండల టీడీపీ నాయకులతోపాటు, ఎనుమలదొడ్డి, కరిగానపల్లి, బెస్తరపల్లి జంబులగుంప తదితర గ్రామాల్లోని వారు విచ్చేశారు.

## మహిళా శక్తి పథకంతో మహిళా లోకాన్ని మహాశక్తిగా తీర్చి దిద్దనున్న చంద్రబాబు

**- ఉన్నం వరలక్ష్మి, కుటుంబ సభ్యులు**

శెట్టూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త



బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కరిడిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా తెలుగు మహిళ ఉన్నం వరలక్ష్మి, కుటుంబ సభ్యులు విస్తృతప్రచారం కార్యక్రమం అనంతరం ఉన్నం వరలక్ష్మి పుర వీధుల గుండా ప్రతి ఇంటికి తిరుగుతూ చీర, గాజులు, పసుపు, కుంకుమ ఇచ్చి మనం చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకతను, అదే విధంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా వారికి అందే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మ ండల కన్వీనర్ పాల బండ్ల తిప్పారెడ్డి, మాజీ మండల కన్వీనర్ గురు ప్రసాద్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రంగప్ప, మండల తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిగిలో కేంద్ర కరువు బృందం పర్యటన

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



పంటను పరిశీలిస్తున్న కరువు బృందం

పరిగి మండలంలో బుధవారం కేంద్ర కరువు బృందం పర్యటించింది. ప్రభుత్వం పరిగి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో కేంద్ర కరువు బృందం మండలంలోని పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మోద గ్రామ పంచాయతీలో కరువు పరిస్థితులను పరిశీలించి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ వీలైనంత త్వరగా రైతుల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర కరువు బృందానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కరువు బృందం సభ్యులు దేవేంద్రరావు, ప్రదీప్‌కుమార్, అంజు, బసేరా, జాయింట్ కలెక్టర్ చేతన్, సబ్‌కలెక్టర్ కార్తీక్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఓటమి భయంలో జగన్... కాలవ ఎద్దేవా...

రాయదుర్గం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



కాలవ శ్రీనివాసులు

సాధారణ ఎన్నికలకు మూడు నెలల ముందే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఓటమి భయం అవహించిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఎద్దేవచేశారు. బుధవారం ఆయన పట్టణంలోని తన నివాసంలో విడియో ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జగన్ 11మంది ఎమ్మెల్యేలకు స్థాన చలనం కల్పించారన్నారు. అందులో ముగ్గురు మంత్రులు ఉండటం ఆశ్చర్యకరమన్నారు. మంత్రులే గెలవలేరనే అభిప్రాయానికొచ్చిన తర్వాత జగన్ నైతికంగా ఓటమిని ఒప్పుకున్నట్లేనన్నారు. 151మంది వైసిపి, ఎమ్మెల్యేల్లో 70మంది ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారని స్వయంగా వైసిపి చేసిన సర్వేలే బట్ట బయలు చేశారన్నారు. వాస్తవానికి మార్చాల్సింది వైసిపి అభ్యర్థులను కాదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినని ప్రజలు మానసికంగా సిద్దమై ఉన్నారన్నారు. మళ్లీ ఈ రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరమని, ఒకటో తేదినే జీతాలు రావాలంటే జగన్ అనే దరిద్రాన్ని వదిలించుకోవాలనే దృడ నిశ్చయంతో ఉద్యోగులు ఉన్నారన్నారు. వైసిపి మార్చాలని సిద్దం చేసిన జాబితాలో రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేరు కూడా ఉందని పత్రికల్లో ప్రచురితమైం దన్నారు. రాయదుర్గం వైసిపి అభ్యర్థిగా కాపు రామచంద్రారెడ్డి అయితే తాను 50వేల మెజార్టితో గెలుస్తానని, ఇప్పటికే అనేక సార్లు ప్రకటించానన్నారు. అతనికి టికెట్ రాకపోతే, అభ్యర్థి ఎవరైనా తాను 45వేల మెజార్టితో గెలుస్తానని స్పష్టం చేశారు. గెలుపును అభ్యర్థుల మార్పు ప్రభావితం చేయబోదనే సత్యాన్ని వైసిపి నాయకత్వం గ్రహించాలని హితువు పలికారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడికి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడుతుందని, అలాగే రాయదుర్గంలో తాను 50వేల మెజార్టితో గెలవబోతున్నానని దీన్ని రాసి పెట్టుకోవాలని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.

## అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెపై ముఖ్యమంత్రి స్పందించాలి... సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్.

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:



నిరసనలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు చేస్తున్నటువంటి సమ్మెపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చొరవ తీసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మె రెండవ రోజులో భాగంగా రాయదుర్గం పట్టణంలో అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీబావం తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే అన్నారు. పాదయాత్ర సందర్బంలో జగన్‌మోహన్‌రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మహిళా కార్మికులు రోడ్లపైకి వచ్చే విధంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో అనేకసార్లు మంత్రులు, ఎమ్మెల్యేలు, సిఎస్‌లతో చర్చలు జరిపినప్పటికి ఈ చర్చల్లో అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై స్పష్టమైన వైఖరిని, వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం చేయాలంటూ సమ్మె చేస్తుంటే మరోవైపు ప్రభుత్వం అధికారులతో బెదింపులకు పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై చొరవ తీసుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా సిఐటియు అనుబంధ రంగాల కార్మికులను మరియు రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, సిపిఎం నాయకులు మధు, ఆంజి, ఆంజినేయులు, నాగరాజు, రమేష్, శంకర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ, ఉల్లిగమ్మ, రుద్రమ్మ, రాయదుర్గం మండల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, తదితరులు

గుమ్మఘట్ట, డిసెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్నటువంటి సమ్మెపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మె రెండవ రోజులో భాగంగా గుమ్మఘట్ట మండల కేంద్రంలో యదావిధిగా సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా మేరీ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధిక మెహ్రూన్, రుద్రమ్మ, చంద్రకళ, మల్లక్క, గుమ్మఘట్ట మండల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా

లేపాక్షి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడి కార్యకర్తలు, మినీ అంగన్‌వాడి కేంద్రాల కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా బుధవారం లేపాక్షి మండల రెవెన్యూ కార్యాలయం ముందు అంగన్‌వాడి కార్యకర్తలు ఏఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కార్యకర్తల సంఘం నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడిలకు కనీసవేతనం 26 వేలకు పెంచాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, హెల్పర్లకు పదోన్నతులు కల్పించాలని, ఆఖరి వేతనంతో పాటే 50 శాతం పెన్షన్ మంజూరు చేయాలని, సర్వీసులో వుండి మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, బీమా ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌ల సౌకర్యం కల్పించాలని, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, 2017లో బకాయిపడిన టిఎ బిల్లులు, ఇతర బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని, ఎఫ్ఆర్ఎస్ తదితర యాప్షన్లను రద్దు చేసి ఒకేయాప్‌ద్వారా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి శివప్ప, నాయకులు నారాయణరెడ్డి, గోవిందు, సిపిఎం నాయకులు నరసింహప్పలతో పాటు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకలకు విరాళం

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలోని లక్ష్మీపురంలో వెలసిన శ్రీబాలాజీ దేవస్థానంలో ఈ నెల 23వతేదీన జరిగే వైకుంఠ ఏకాదశి వేడుకలకు మిథున్ టెక్నాలజీస్ బెంగుళూరు, శ్రీసాయి విద్యానికేతన్ అధినేతలు భాస్కర్‌రెడ్డి, బాలాజీరెడ్డిలు 18 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి వేడుకల సందర్భంగా పుష్పాలంకరణకు విరాళం అందచేసినట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సత్యనారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగుల నిరసన

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న ఆర్టీసి ఉద్యోగులు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బుధ వారం హిందూపురం డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసి ఉద్యోగులు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## నిత్యావసరసరుకుల అందజేత

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



నిత్యావసరసరుకులు అందచేస్తున్న రవికుమార్

హిందూపురం రూరల్ మండలం చౌళూరు గ్రామానికి చెందిన రంగప్ప కుటుంబానికి బుధవారం ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు, న్యాయవాది రవికుమార్ 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందచేశారు. నాలుగు నెలల క్రితం రంగప్ప కూలి పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు గోడకూలి కాలు మీద పడడంతో కుడికాలు పూర్తిగా తొలగించారు. దీంతో కుటుంబం గడవడం కష్టంగా వుండడంతో విషయం తెలుసుకున్న రవికుమార్ ఆ కుటుంబానికి నిత్యావసరసరుకులు అందచేశారు. అదేవిధంగా బాధితునికి త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయప్ప, తిప్పన్న, హరీష్, ఆది లక్ష్మమ్మ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఎన్నికలకు సిద్ధంగా వుండాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హిందూపురం రూరల్ కిరికెర పంచాయతీ పరిధిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపినాయకులు మాట్లాడుతూ పార్టీశ్రేణులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలకు సిద్ధంగా వుండాలన్నారు. అదేవిధంగా తెలుగుదేశంపార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్లని వైసిపి ప్రజా వ్యతిరేక పాలనను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి నాయకుడు కార్యకర్త వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బేవనహళ్లి ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూజల్లో పాల్గొన్న వైసిపి ఇన్‌చార్జ్ దీపిక

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న దీపిక, తదితరులు

పట్టణంలోని శ్రీపేటా వేంకటరమణ స్వామి ఆలయంలో బుధవారం జరిగిన పూజల్లో వైసిపి హిందూపురం సమన్వయకర్త దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వుండాలని ఆమె దేవున్ని కోరినట్లు తెలిపారు. అనంతరం భగీరథ నవీన్ దంపతులు దీపికాకు వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రబాబు, కాణిపాకం ఆలయ డైరెక్టర్ రవీంద్రుడు, గోపిచంద్ర, పాల్గొన్నారు.

## ఆటోల్లో పరిమితికి మించి తరలిస్తే చర్యలు

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

**వార్త ప్రభావం**



ఆటో డ్రైవర్లను హెచ్చరిస్తున్న ఎంవిఐ జయశ్రీ

ఆటోల్లో పరిమితికి మించి కార్మికులను తరలిస్తే పరిశ్రమపై అలాగే ఆటో డ్రైవర్లపై తప్పక చర్యలు తీసుకుంటామని హిందూపురం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జయశ్రీ టెక్స్‌పోర్ట్ ఓవర్సీస్ ప్రైవేటు లిమిటెడ్ (నిషా డిజైన్స్) యాజమాన్యానికి ఆదేవిధంగా ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. గారె ్మంట్స్ పరిశ్రమలో పనిచేసే మహిళా కార్మికులను ఆటోల్లో కుక్కి తరలిస్తుండడంపై మంగళవారం ప్రభాతవార్తలో కార్మికుల ప్రాణాలతో చెలగాటం అన్న పేరుతో కథనం వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే. దీనిపై జిల్లా రవాణాశాఖ అధికారి కరుణసాగర్‌రెడ్డి స్పందిస్తూ పరిశ్రమ కార్మికుల రవాణా సౌకర్యంపై పరిశ్రమ వద్ద పరిశీలించి నివేదిక అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో మోటర్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ జయశ్రీ అధికారులు పరిశ్రమ వద్దకు వెళ్లి మహిళా కార్మికులను ఇలా పరిమితికి మించి ఆటోల్లో తరలిస్తుండడపై సంబంధిత పరిశ్రమ యాజమాన్యానికి అదేవిధంగా ఆటో డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పరిమితి మేరకు మహిళా కార్మికులకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేసేందుకు రెండు రోజులు గడువు కావాలని పరిశ్రమ యాజమాన్యం అధికారులను కోరారు.

## అన్న సంతర్పణకు విరాళం వితరణ

డి.హిరేహాళ్ డిసెంబరు 13 ప్రభాతవార్త



విరాళం అందిస్తున్న నాయకుల బండి క్రిష్టప్ప తదితరులు

ఆలిండియా వాల్మీకి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న అనంతపురం నగరంలో జరగనున్న ఎస్టీ పునరుద్ధరణ ర్యాలీ, నిరాహార దీక్ష కార్యక్రమంకు రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి తరుపున అన్న సంతర్పణకు విరాళం అందజేశారు. విరాళం విషయమై ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ఉపకోశాధికారి పైతోట రఘు, ఇతర సభ్యులతో చర్చించారు. అనంతరం బుధవారం అనంతపురం నగరంలో విశ్రాంతి ఉద్యోగి రామాంజనేయప్రసాద్ దంపతులతో కలసి ఆలిండియా వాల్మీకి సేవాసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి తలారివెంకటేష్‌కు రూ.1100లు విరాళం అందించారు. రాజకీయ పార్టీల కతీతంగా చేపట్టిన వాల్మీకుల ఎస్టీ పునరుద్దరణ కోసం ఉద్యమిస్తున్న కార్యక్రమంలో ర్యాలీ, నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలపడంతో సుముఖత వ్యక్తంచేసి విరాళం ఇచ్చారు. అడిగిన వెంటనే సంతోషంగా వాల్మీకి సామాజికవర్గం సోదరులు, బంధు మిత్రులు పాల్గొనే ఈ కార్యక్రమంకు భోజన సౌకర్యం కోసం విరాళం అందించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ సందర్బంగా రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్టీ పునరుద్దణకై జిల్లా కేంద్రంలో ఆర్ట్స్ కాలేజీ నుండి చేపట్టనున్న ర్యాలీ, నిరాహార దీక్షలో వాల్మీకి సోదరులు రాజకీయ పార్టీల కతీతంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఇందులో ఆ సేవా సమితి యూత్ హరీష్‌కుమార్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, నాయకుల గంగాధర, ముత్తయ్య, అజ్జైటైలర్ రఘు, మిత్రుడు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రి పంపిణీ

డి.హిరేహాళ్ డిసెంబరు 13 ప్రభాతవార్త



క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న వైకాపా శ్రేణులు

ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలకు సుమారు మూడు నెలల సమయం ఉన్నందున గ్రామ సచివాలయాల పరిధిలో క్రీడాకారులను గుర్తించి శిక్షణ పొందేలా శాఫ్ ప్రత్యేక ప్రణాలిక రూపొంది స్తోందని ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి తెలిపారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు, సర్పంచిలు లక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, పార్టీ శ్రేణులతో కలసి ఆడుదాం-ఆంధ్ర క్రీడా సామాగ్రిని ఆయా పంచాయతీల కార్యదర్శులకు అందజేశారు. యువతలో విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్నిపెంపొందించాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఆడుదాం-ఆంధ్ర క్రీడల పోటీలను నిర్వహిస్తోందని దీంతో యువతలో ఆరోగ్యం, దేహదారుఢ్యం పెంపొందుతాయన్నారు. అందు ఆయా పాఠశాల ల పరిధిలో పిఈటీల ద్వారా క్రీడాకారులకు శిక్షణ ఇస్తారని నెల రోజులకు పైగా ఈ పోటీలు జరుగుతాయని ప్రతిభ కనపరచిన విజేతలు బహుమతుల ప్రధానం చేసే విషయమై కమిటీ సమగ్ర అధ్యయనం చేస్తోందని ఆయన చెప్పారు. ఈ ఆటల పోటీల్లో ప్రతిభ కనపరచిన వారిని గుర్తించి భవిష్యత్తులో నైపుణ్యమైన శిక్షణ అందించి జాతీయ స్థాయిలో సత్తా చాటేలా తీర్చి తిద్దుతుందని తెలిపారు. క్రీడా సామాగ్రి బ్యాట్మిటన్ రాకెట్లు, రింగులు, క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఇందులో పాలనాధికారి బలరాంరావు, పంచాయతీ కార్యదర్శులు ఏ.ఎస్.వి.రమణ, నాగరాజు, సిబ్బంది రామచంద్ర, గంగన్న, వైకాపా మండల బిసి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, సింగాడి మంజునాథ, ఎఫ్.ఏ.వన్నూరుస్వామి పాల్గొన్నారు.

## ప్రతిభకు అభినందన

డి.హిరేహాళ్ డిసెంబరు 13 ప్రభాతవార్త



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

నీసా ఎంట్రెన్స్ టెస్టుకు అనుబందంగా నిర్వహంచే టెస్టుకు విద్యార్థుల ఎంపిక కావడంతో వారి ప్రతిభకు ఉపాధ్యా బృందం అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే డి.హిరేహాళ్ మండలం కల్యం గ్రామంలోని బాలమేధావి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలెయన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీసా ఎంట్రెన్స్ టెస్టుకు అనుబందంగా నాట్ మొదటి విడత పరీక్ష నిర్వహించడం జరిగింది. మొదటి విడత పరీక్షకు బాలమేధావి విద్యార్థులు 120 మంది హాజరుకాగా రెండవ విడత పరీక్షకు 8 మంది విద్యార్థులు అర్హత సాదించారు. రెండవ విడతలో పాల్గొననున్న విద్యార్థులు 6వ తరగతి విద్యార్థి బి.యోగేష్, 7వ తరగతి విద్యార్థిని కె.హర్షిత, 8వ తరగతి విద్యార్థులు టి.అర్చన, ఎస్.ప్రణిత, కె.నందిని, యు.నవ్య, 9వ తరగతి విద్యార్థి కె.చిరుత, 10వ తరగతి విద్యార్థి డి.సాత్విక్ లు ఈనెల 17న పరీక్షకు హాజరువుతున్నట్లు పాఠశాల కర్స్‌పాండెంట్ వన్నూరుస్వామి తెలిపారు. రెండవ విడతలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నాసా కేంద్రం సందర్సించే అవకాశం కలుగుతుందని మాపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరచి విజయం సాదించాలని ఆయన అభినందనలు తెలిపారు.

## వేణురెడ్డిని కలిసిన సెక్యూరిటీ సిబ్బంది

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



వేణురెడ్డికి సమస్యలు వివరిస్తున్న సిబ్బంది

హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డిని బుధవారం హిందూపురం మున్సిపల్‌మార్కెట్ సెక్యూరిటీ సిబ్బంది కలిశారు. ఈ సందర్బంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను వేణురెడ్డి దృష్టికి తీసుకెళ్లగా త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని వేణురెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మె

కంబదూరు,డిసెంబర్ 13,ప్రబాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం తమడిమాండ్లను పరిష్కరించాలని కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడాఉద్యోగులు కంబదూరు వైయాస్సార్ సర్కిల్ నందు బుధవారం రెండవ రోజు నిరవధిక సమ్మె కోనసాగించారు. ఈసందర్బంగా వారుమాట్లాడుతూ అంగన్వాడిలకు వేతనాలు పెంచుతూ,లబ్ధిదారులకు నాణ్యమైనససరుకులను ప్రభుత్వం అందించాలన్నారు. పదవీ విమరణ పోందిన తర్వాత ప్రభుత్వం 5 లక్షలు చెలించె విధంగా చర్యలు తీసుకుంటూ,50 శాతం పెన్షన్ ఇవ్వాలన్నారు. హెల్పర్లు ప్రమోషన్లలో విబ్ధనలు పాటించి రాజకీయ జోక్యం లేకుండా చేసి,అంగన్వాడిల ఇతర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సమ్మెలో అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 13-12-2023 PM 10:50 Page 1



# మడకశిర తెదేపా టికెట్ ఎవరికి దక్కేనో ?

## పలువురు ఆశావాహులు-పోటాపోటీగా నమ్మకాలు - పోటీలో నేనంటే నేనని జోరుగా ప్రచారాలు

మడకశిర డిసెంబర్ 13 ప్రభాతవార్త; మే నెలలో కర్ణాటక ఈనెలలో తెలంగాణ ఎన్నికలు ముగిశాక ఇప్పుడు అందరి దృష్టి మన ఆంధ్రప్రదేశ్ వైపే అని ప్రజలు ఆలోచించి ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉభయజిల్లాలైన అనంతపురం శ్రీసత్యసాయి జిల్లాలు తేదేపా కంచుకోటలే అని పేరు. కానీ 2019 ఎన్నికల్లో రెండు స్థానాలు తప్ప అన్ని స్థానాలు వైకాపా కైవసం చేసుకొంది. ఇక జరుగబోయే ఎన్నికల్లో ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే. మన మడకశిర విషయానికి వస్తే నియోజకవర్గంలో మాత్రం పలువురు ఆశావాహులు పోటీపడుతున్నారు. ఇప్పటికే సుమారుగా 13 మంది వ్యక్తిగత వివరాలను తేదేపా అధినేత నారాచంద్రబాబునాయుడుకు సమర్పించారని వినికిడి. గతంలోకి వెళ్తే గుండుమల తిప్పేస్వామి కాంగ్రెస్‌ను వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన తరువాత నియోజకవర్గ వాప్తంగా తెలుగుదేశం పార్టీ మరింత బలపడిందని ఆబలంతోనే 2014లో తెలుగుదేశం పార్టీ మడకశిరలో విజయ ఢంకా మ్రోగించి ఈరన్న గెలిచారని ప్రజలు అప్పట్లో అన్నారు. కానీ నామినేషన్ పత్రంలో కొన్ని అవాస్తవాలు వ్రాశాడనే అభియోగం మీద ఈరన్నపై అప్పట్లో అనర్హత వేటు పడింది. 2019 లో కూడా అనేక మంది ఆశావాహులు పోటీలో ఉన్నా ఈరన్నకే టికెట్ దక్కింది. కానీ ఈరన్న ఓడిపోవడంతో తేదేపా శ్రేణుల్లో కొంత నిరుత్సాహం ఏర్పడింది. ఈరన్న గుండుమల తిప్పేస్వామిలు విడిపోయారు.

ఈరన్న ఎన్ని కార్యక్ర మాలు తేదేపా కార్యకర్తల్లో మునుపటి ఉత్సాహాన్ని నింపలేకపో యారు. మరోపక్క గుండుమల తిప్పేస్వామి కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి తన వ్యూహ రచనలతో పార్టీ ఆదేశాలను శిరసావహిస్తూ నూతనోత్తేజంతో పార్టీ కార్యక్ర మాలి ్న అంచనాలకు మించి చేయడం ఆ కార్యక్రమాలు దిగ్విజయం కావడం తో తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ పదవినుండి ఈరన్న ను తొలగించి గుండుమల తిప్పేస్వామికి నియోజకవర్గం పూర్తీ బాధ్యతలను అప్పగిస్తూ కో ఆర్డినేటర్ పదవిని కట్టబెట్టింది. ఇక అప్పటినుండి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్య ్యంలో అన్ని కార్యక్రమాలు భారీస్థాయిలో అంచనాలకు మించి చేయడంతో మడకశిర నియోజకవర్గంలో బలమైన నాయకుడుగా గుండుమల తిప్పేస్వామి ఎదిగారు. దీంతో గుండుమల తిప్పేస్వామి బలపరచిన వ్యక్తికే టికెట్ వస్తుందని జోరుగా ప్రచారం సాగుతోంది.



ఈ విష యంపై గుండుమల తిప్పేస్వా మిని ప్రశ్నించగా అధి ష్ఠానం ఆదేశాల మేరకు నడుచు కుంటానని అధిష్ఠానం ఎవరికి టికెట్ కేటాయించిన వారి విజయం కోసం, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నారాచంద్రబాబు నాయుడును ముఖ్య మంత్రిని చేయడమే ఏకైక లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే తేదేపాలో ఇంకను ఎవరికీ టికెట్ ఖరారు కాలేదని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రం గెలుపు గుర్రాల పైనే నమ్మకం ఉంచాడని ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పార్టీ వెన్నంటే ఉన్న వారికే ప్రాధాన్యత ఉంటుందని ఈ మధ్యనే ప్రకాశం ఉభయ జిల్లాల పార్టీ సమావేశంలో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అందులోను ముఖ్యంగా యువతకు ప్రాధాన్యత ఉంటుందని కొత్త వారికి అవకాశం కల్పిస్తామని కూడా అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే నారాచంద్రబాబు నాయుడు ఏమాత్రం తగ్గకుండా ఎలాంటి మొహమాటాలకు తావీయకుండా విజయం సాధించే అభ్యర్థులనే ఖరారు చేస్తారనేది అక్షర సత్యమని తెలుస్ొ్తంది. కానీ పలువురు ఆశావాహులు మాత్రం పోటాపోటీగా నాకే టికెట్ వస్తుందని నాకే టికెట్ ఖరారవుతుందని ఎవరి నమ్మకంలో వారున్నారు. ఎవరికి వారే టికెట్ వచ్చిందని నాకే టికెట్ వస్తుందని జోరుగా ప్రచారాలు చేసుకొంటూ ఆనందంలో మునిగి తేలుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత అభ ్యర్థుల విజయోభిలాషిగా నారాచంద్రబాబు నాయుడు మడకశిర టికెట్ ఎవరికి కేటాయిస్తారో వేచి చూద్దాం--!

# అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్షం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ధర్మవరం,డిసెంబర్ 13,ప్రభాతవార్త: నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు అడ్డుకోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం నియోజవర్గ అభివృద్ధిపై చేసినటువంటి పనులను తెలిపెందుకు ర్యాలీని నిర్వహి ంచారు.ఈ ర్యాలీ ఎమ్మెల్యే ఇంటి వద్ద నుండి వైయాస్సార్ విగ్రహం వరకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.తొలుత వైయాస్సార్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.తదుపరి ఈ ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుండి నియోజక వర్గం లోని నాలుగు మండలాలను అభివృద్ధి బాటలో నడిపించేదుకు ఎంతో కృషి చేస్తూ ఎంటే,ప్రతిపక్షాలు బురద చల్లడం మానుకోవాలన్నారు. తాను ఎమె ్మల్యేగా ఉన్నప్పుడు పట్టణంలో 108 కోట్లతో నూతనంగా నిర్మించ్‍బోయే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై అందరికి సమ న్యాయం జరిగే విధంగా తాను కృషి చేయడం జరిగిందని తెలిపారు.గతంలో గాంధీ నగర్ రోడ్డు విస్తరణ,పో తు కుంట ఫ్లై ఓవర్‌బ్రిడ్జి,ఇళ్ల పట్టాలు.,ఇల్లేడు బండ రిజ్వా యర్, కూరగా యల మార్కెట్,తాడిమర్రి రోడ్డు విస్తరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు తాను కృషి చేస్తున్నాని తెలిపారు.కొన్ని పార్టీలు పని కల్పించుకోని నాపై కుట్రపన్ని ప్రజలకు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని తెలిపారు.కుట్ర రాజకీయాలు జరపకుండా అభివృద్ధికి తగిన సలహాలు ప్రతి పక్షాలు ఇచ్చినప్పుడే ధర్మవరం అభివృద్ధికి నోచుకుంటందని తెలిపారు.ఎవరు ఏమి చెప్పినా ఎంత అడ్డుపడినా నా నియోజకవర్గాన్ని ప్రజల సహాయ సహకారాలతో ప్రభుత్వం యేక్క నిధులతో మరింత అభి వృద్ధి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి,వైస్ చైర్మన్‌లు వేముల జయరాంరెడ్డి,శంషాద్ బేగం, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్రా,మాజీ వైస్ చైర్మన్లు మాసపల్లి సాయి కుమార్, చందామూరి నారాయణరెడ్డి,కాచర్ల అంజి,బాల్‌రెడ్డి,సుభాన్ బాషా ,పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైసిపి నాయకులు,కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు.

# ఓటర్ల జాబితా సవరణలో లోపించిన పారదర్శకత.... కాలవ ఫిర్యాదు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా జరగని కారణంగా అనేక లోపాలు చోటు చేసుకుంటున్నాయని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. జాబితాలో తప్పు లు, అవకతవకలపై బుధవారం ఆయన ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ అధికారుల లెక్కల ప్రకారం వివిధ ప్రాంతాల నుండి సుమారు పదిహేడు వేల మంది రాయదుర్గానికి ఓట్లు బదిలీ చేయించుకున్నారన్నారు. వారి వివరాలు పారదర్శకంగా లేకపోవడం అనేక అనుమానాలను కలిగిస్తోందన్నారు. ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా, జవాబుదారితనంగా ఉండాలని ఆది నుండి తెలుగుదేశం పార్టీ బలంగా కోరుకుంటోందన్నారు. ప్రజాభిమానం కోల్పోయిన అధికార వైసిపి దొంగ ఓట్లను సృష్టించడానికి తెలుగుదేశం సానుభూతి పరుల ఓట్లను తొలగించడానికి అనేక కుట్రలకు పాల్పడుతోందన్నారు. వైసిపి నాయకులు హైదరాబాద్, తాడేపల్లిలో ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని దొంగ ఓట్లను చేర్చుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి దుశ్చర్యలు సగటు ఓటరు హక్కులను హరించివేస్తాయన్నారు. దొంగనోట్లు, నకిలీ ఓటర్ల వల్ల ప్రజా తీర్పు ప్రభావితమయ్యే ప్రమాద ముంటుందన్నారు. ఎన్నికల్లో దొడ్డిదారిన గెలవడానికి వాలంటీర్లను, ఎఫ్‌పి షాప్ డీలర్ల కుటుంబ సభ్యులను, బిఎల్ఎలుగా వైసిపి నియమి ంచింద న్నారు. వారు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను గుర్తించి ఫారం.7 ద్వారా తొలగించడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. తహసీల్దార్ స్థాయి అధికా రులు కూడా నేడు నోటీసులు అందించి, మరుసటి రోజు హాజరు కావాలని వారికి నోటి సు. 14జారీ చేస్తున్నార న్నారు. ఎన్నికల నియ మావళి ని విధిగా అమలుచేయాల్సి న అధికారులు కొంతమంది విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. తొలగిస్తున్న, చేరుస్తున్న ఓటర్ల జాబితా వివరాలను అన్ని రాజకీయ పార్టీలకు పారదర్శకంగా ఇవ్వగలిగితేనే ఓటర్ల సవరణ జాబితాకు అర్థం, పరమార్థం ఉంటుందని కాలువ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బళ్లారి నుండి ఓటర్లనుు రాయదు ర్గానికి బదిలీ చేస్తున్నాడన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయన్నారు. ఫారం.06, 07,08ఓటర్ల పూర్తి వివరాలు ఆయా రాజకీయ పార్టీలకు అందించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడంతో ఎన్నికల అధికా రులకు సహకరించే అవకాశాన్ని కల్పించాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, క్లస్టర్ ఇంచార్జీ పాటిల్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన మాజీ మంత్రి కాలవ

# పచ్చదనం పేరిట పక్కా దోపిడీ

## - ఒక్కో మొక్కకు రూ.10 వేలు వ్యయం - ట్రీ గార్డ్ లేదు..నీళ్లు పోసిన పాపానపోలేదు - వైకాపా పాలనలో ప్రజాధనం దుర్వినియోగం - ఎన్‌టిఆర్ మార్గరోడ్డులో గ్రీనరీ పేరిట లక్షల్లో దోపిడీ - జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

అనంత నగరాన్ని అభివృద్ధి చేస్తామని నమ్మబలికి అందలమెక్కిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగరంలో చేసిన అభివృద్ధి శూన్యమని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ టిసి వరుణ్ దుయ్యబట్టారు. గ్రీనరీ పేరిట లక్షల్లో జరిగిన అవినీతిని ఆయన బట్టబయలు చేశారు. అనంతపురం నగరంలోని ఎన్‌టిఆర్ మార్గరో డ్డులో జనసేన శ్రేణులతో కలిసి పర్యటించిన టిసి వరుణ్ అక్కడ అవినీతిని నిలదీశారు. మొక్కల పెంపకం కోసం అంటూ ఒక్కో మొక్కను 10 వేలు వ ్యయం చేసి కొనుగోలు చేసినట్లుగా చెబుతున్న వైసిపి నేతలు జనసేన ఇదేమని ప్రశ ్న ంచగానే ఒక్కోక మొక్క 3500 రూపాయలు అంటూ నాలుక కరుచుకునే ప్రయత్నం చేశారని, పోనీ అదైనా సక్రమంగా చేశారా అంటే కనీసం ఆ మొక్కకు ట్రీ గార్డ్ లేదు. నీళ్లు పోసిన పాపానపోలేదని మండిపడ్డారు. ఫలితంగా వేలాది రూపాయలు ఖర్చు చేసి నాటిన మొక్కలు ఎండిపో యా యి. ఇలా మొక్కలను ఏమాత్రం సంరక్షించకుండా లక్షలాది రూపాయల అవినీతికి తెరదీసిందని ఆరోపించారు. అనంత నగరంలో జరిగిన అభివృద్ధిపై తక్షణమే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ వసీంలు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి అవినీతి అక్రమాలపై జనసేన రాజీలేని పోరాటాలు చేసు ్తంద ని, రానున ్న ఎన్నికల్లో అనంతపురం అర్బన్‌లో జనసేన జెండా ఎగురవేస్తామని టిసి వరుణ్ స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాం తీయ మహిళా కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు కిరణ కుమార్, అవుకు విజ యకుమార్, ముప్పూరు కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, చక్రపాణి, హుస్సేన్, నగర కార్యదర్శులు లాల్‌స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, వెంకటరమణ, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్య లు సంతోష్, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, అంజలి, వర్షిత, అ రుణ, నాయకులు చిరు, హీద్దూ, మంజు, సీనా, విజయదేవరాయల్, తిరు మలేష్, హరికృష్ణ, హరిప్రసాద్, వంశి, అంజి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి చర్యలు

## - రైతులకు మౌళిక సదుపాయాల కల్పన - చైర్‌పర్సన్ ఆర్‌కె ఫిర్దోస్‌భాను ఖలీల్

హిందూపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ ఆర్‌కె ఫిర్దోస్‌భాను ఖలీల్ సూచించారు. స్థానిక మార్కెట్‌యార్డులో బుధవారం పాలక మండలి ప్రథమ సమావేశాన్ని నిర్వహిం చారు. వైస్‌చైర్మన్ మహేంద్రనాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు ఆర్‌కె ఖలీల్, యార్డు కార్యదర్శి కిషోర్, పాలక మండల సభ్యులు పాల్గొన్నారు. మొక్కజొన్న కొనే వ్యాపారులు యార్డులో కొనుగోలు చేసేలా వారితో చర్చించాలని అధికారులకు సూచించారు. రైతులు తెచ్చిన సరుకుకు నాణ్యమైన ధర, సరైన తూకాలతో న్యాయంగా వ్యవహరించాలని ట్రేడర్లకు స్పష్టం చేశారు. కనీస సదుపాయాల కోసం కొత్తగా మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఇతర అంశాలపై కూడా సభ్యులు విస్తృతంగా చర్చించారు.



సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

# అంగన్‌వాడీలపై కక్షకట్టి వేదిస్తోన్న ప్రభుత్వం

## - టిడిపి అధికారంలోకి వచ్చాక డిమాండ్లు పరిష్కరిస్తాం - సమ్మెలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 13, ప్రభాతవార్త : అంగన్‌వాడీలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న జగన్ ప్రభుత్వం డిమాండ్లు పరిష్కరించమంటే కక్షకట్టి వేదిస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద చేపట్టిన అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపట్టిన సమ్మె బుధవారం రెండవ రోజూ కొనసాగింది. ఈ సమ్మెలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడు తూ... నాలుగు సంవత్సరాలుగా అంగన్‌వాడీలతో వెట్టి చాకిరీ చేయించుకిన వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 55,605 అంగన్‌వాడీ సెంటర్లలో నిరవధికంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వా నికి వారి సమస్యలు పట్టెలేదన్నారు. రోడ్డెక్కి ఆక్రందనలు చేస్తుంటే ప్రభుత్వ ం నిమ్మె కు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. వెట్టి చాకిరీ చేయిస్తూ కనీస వేతనాలు సకాలంలో ఇవ్వకుండా వేదిస్తోందన్నారు. తెలంగాణా కంటే ఎక్కువగా జీతా లు ఇస్తానని ప్రగల్భాలు పలకిన సిఎం ఇప్పుడెందుకు నొరెత్త డం లేదని ప్రశ్నించారు. యాప్‌ల పేరుతో పనిభారం పెంచడమే కాక సెంట ర్ల అద్దె లు, గ్యాస్ బిల్లులు, టిఏ, డిఏ, కూరగాయాల బిల్లులు సకాలంలో చెల్లిం చడం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగు ణంగా గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. కనీసం వేతనం రూ 26వేలతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసి మహిళను ఇంటి యజమాని చేసిందన్నారు. అన్ని రంగాల్లో మహిళా మణులు రాణిం చాలని తొలిసారిగా డ్వాక్రా సంఘాలు స్థాపించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన వ్యక్తి చంద్ర బాబు అన్నా రు. గత తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో రూ 4200 ఉన్న వేతనాన్ని రూ 10500 పెంచామని అలాగే మినీ వర్కర్ల, ఆయాల వేత నాన్ని రూ 3500 ఉన్న జీతాన్ని రూ 6000 పెంచి వారికి అన్ని విధాలా అండగా ఉన్నా మన్నారు. వాడీల న్యాయపోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తాం దన్నారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన అమలు చేయకపోతే తెలంగాణాలో బిఆర్ఎస్‌కు పిట్టిన గతే వైసిపికి పడుతుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అం గన్‌వాడీల డిమాండ్లను పరిష్కారిస్తామని పల్లె హామీ ఇచ్చారు. నేటి (గురువారం) సమ్మె లో భాగంగా వంటా వార్పు కార్యక్రమానికి తనవంతు సహకారం అందించి ఏర్పాట్లు చేస్తానని పల్లె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు లక్ష్మినారాయణ, కుళ్లాయప్ప, శ్రీరాములు, రంగమ్మతో పాటు టిడిపి నాయ కులు డాక్టర్ జాకీర్ అహమ్మద్, జెరిపిటి అంజినప్ప, ఓబుళరెడ్డి, గిరినాథరెడ్డి, చౌట కిష్ట, ఉత్తప్ప, షాను, మధుసూదన్‌రెడ్డి, కుమార్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెల్యే పాల్గొన్న మాజీ మంత్రి పల్లె



సిడిపిఓ కార్యలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు

# తూకాలు, కొలతలపై తనిఖీలు

యాడికి(తాడిపత్రి),డిసెంబరు13,ప్రభాతవార్తః విపణిలో జరుగుతున్న తూకాలు, కొలతల్లో మోసాలపై తూనికలు,కొలతల శాఖ అధికారి శంకర్ బుధవారం యాడికి పరిసరాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. యాడికి మండల వ్యాప్తంగా టోకు వ్యాపారాలు, చౌకదుకాణాలు, పెట్రోలు బంకుల తో పాటు సాధారణ దుకాణాల్లో మోసాలు ఎక్కువయ్యాయని వస్తున్న వార్తల నేపథ్యంలో వీటన్నిటిపై ప్రత్యేక దృష్టి సారించి తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తూకాలు, కొలతల్లో వినియోగదారులను మోసం చేసేలా ఉన్న ఎలాంటి చర్యలను ఉపేక్షించబోమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాయలచెరువులో గుంటూరుకు చెందిన ఓ టోకు వ్యాపారస్తుడు కాలం తీరిన తూకపు యంత్రాలతో స్థానిక ంగా పత్తి తూకాలు వేస్తున్నట్లు బయట పడటంతోనూ, మరో పైపుల దుకాణంలో బిల్లులు రాయకుండా విక్రయాలు సాగిస్తుండటంతోనూ మూడు కేసులు నమోదు చేసి రూ.26,800లు అపరాధ రుసుము విధించినట్లు శంకర్ తెలిపారు. పెట్రోలు బంకుల్లో గాని, ఇతరత్రా తూనికలు,కొలతల్లో మోసాలకు గాని గురైన వినియోగదారులు తమకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన వివరించారు.



పత్తి తూకపు యంత్రాలను పరిశీలిస్తున్న అధికారి శంకర్



రాయలచెరువు దుకాణంలో బిల్లులను పరిశీలిస్తున్న శంకర్

# అంగన్‌వాడీలపై జగన్‌కు ఎందుకంత కక్ష

## - డిమాండ్లు నెరవేర్చకుండా నిర్బంధాలు, అక్రమ అరెస్టులా..? - టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

.పెనుకొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త

అంగన్‌వాడీలపై జగన్‌కు ఎందుకంత కక్ష అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వ హక కార్యదర్శి సవిత అన్నారు. బుధ వారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా సమ స్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపట్టిన నిరవదిక నిరస ్న కార్యక్రమానికి ఆమె సంఘీభావం తెలిపారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీల న్యా యమై న డిమాండ్లను ముఖ్యమంత్రి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహి స్తునా నన్నారు. నాలుగున్నరేళ్లైనా వాటిని అమలు చేయలేకపో యారన్నారు. అంగన్‌వాడీ న్యాయ పోరాటానికి టిడిపి సంపూర్ణ మద్దతు తెలుప ుతున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్ వాడీల డిమాండ్లను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజినేయులు, మాజీ మం డల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, మాజీ ఎంపిపి నరసింహులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, గుడిపల్లి మాజీ సర్పంచు రంగప్ప, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్ ఎర్రమంచి మాజీ సర్పంచు సోము, త్రివేంద్ర నాయుడు, చిన్న పోతన్న వీర చిన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సవిత



మాట్లాడుతున్న బికె.పార్థసారధి

అంగన్‌వాడీల నిరసన సంపూర్ణ మద్దతు : బికె.పార్థసారధి

సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమానికి తెలుగుదేశ ంపార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి అన్నారు. నిరసన శిబిరానికి చేరుకుని అంగన్‌వాడీలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బికె.పార్థసారధి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు 11 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అంగన్‌వాడీల సమ స్యలు, వేతనాలను ఇంత వరకు పరిష్కరించలేదని విమర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, గ్రాడ్యూ టీతోపాటు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కమ్యునిస్టుల ఉద్యమానికి ఊపిరి కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి

అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో కమ్యునిస్టు ఉద్యమానికి ఊపిరి పోసిన మహానేత కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ పేదల పక్షాన పోరాటం సలపాలని సిపిఐ జిల్లా నేతలు ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ సహ్ సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మ ల్లికార్జున ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం ఇల్లూరు గ్రామంలో జన్మించిన కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి అణగారిన వర్గాలు, బడుగు జీవుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని కొనియాడారు. కష్ట జీవుల విముక్తికి కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి అనేక బాధలను అనుభవించాడన్నారు. బెనారస్ జాతీయ కళాశాలలో స్వాతంత్ర సమర యోధులు సుభాష్‌చంద్రబోస్, ఎంఎన్.రాయ్, బిసి భట్టాచార్య, బాట్లీ వాలా మొదలైన ప్రముఖుల సమావేశాలకు ఆకర్షితుడైన జిల్లాలో విద్యార్థి యువజన సంఘాల నిర్మాణం చేపట్టారన్నారు. 1971 సెప్టెంబర్ నెలలో జరిగిన హైదరాబాద్ మహా సభ వరకు ఆయన బాధ్యతలు శక్తి వంచన లేకుండా నిర్వహించారు. 1971లో కొచ్చిన్‌లో జరిగిన భారత కమ్యునిస్టు పార్టీ మహా సభల్లో కేంద్ర కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు. కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి నిరంతరం మార్క్సిస్ట్ అధ్యయన శీలుడుగా భూ స్వామ్య దౌర్జన్యాలకు ఎదురు నిలిచిన సైనికుడిగా, పేదల పాలిట ఆత్మీయయుడిగా, కమ్యునిస్టు శ్రేణులకు స్ఫూర్తి ప్రధాతగా ఆయన నిలిచారు.



నివాళులు అర్పిస్తున్న సిపిఐ నేతలు

# మడివాల మాచిదేవుడు విగ్రహాన్ని ప్రతిష్టించాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

రజకుల కుల దైవం మడివాల మాచిదేవుడు విగ్రహాన్ని అనంతపురం నగరంలో ప్రతిష్టించాలని, అదే విధంగా అనంతపురం నగర మండలి హెచ్ఎల్‌సి దోబి ఘాట్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం సలీమ్, కమిషన్‌లకు ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ నాయకులు వినతి పత్రాలు అందించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ఇప్పటికే ఎస్టీ, ఎస్సీ ్, బిసి మైనార్టీలు పలు కుల సంఘాలు వారి కుల దైవాల విగ్రహాలను ప్రతిష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ సెక్రెటరీ జనరల్ పి.కమ్మన్న, జిల్లా చైర్మన్ ఎస్‌సి నారాయణ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కలూరు రంగనాథ్, 48వ డివిజన్ కార్పోరేటర్ ఎం. శ్రీనివాసులు, జిల్లా కార్య నిర్వహక కార్యదర్శి ఆలూరు రంగనాయకులు, అనంతపురం నగర కార్యదర్శి సింగారం సాయిప్ర సాద్, దోబీఘాట్ నాయకులు వన్నూరప్ప, జయరాములు, కాటమయ్య, చిన్న మునెప్ప, రమేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు